18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 06 అక్టోబర్ 2024 | పేజీలు 12



## మీరు.. మేము ప్రజల కోసమే ఉన్నాం!

### ప్రజలకు సేవలు అందించి మంచి పేరు తెచ్చుకుందాం

### బదిలీపై వచ్చిన అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

ప్రభుత్వ అధికారులుగా మీరైనా.. ప్రజాప్రతినిధులుగా మేమైనా ఉన్నది ప్రజల కోసమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు, రాప్తాడు నియోజకవర్గానికి బదిలీపై వచ్చిన అధికారులు ఎమ్మెల్యే సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్ద ఎత్తున అధికారులు, ఇతర సిబ్బంది రావడంతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సందడి కనిపించింది. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను కూడా అధికారులు కలిశారు. జిల్లా పంచాయతీ రాజ్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులతో పాటు ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, పంచాయతీ సెక్రటీలతో పాటు పలువురు ఎమ్మెల్యే సునీతను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సునీత విభాగాల వారిగా అధికారులతో సమావేశం మిగతా 2లో

## ప్రభుత్వం ఏదైనా అర్బన్‌లో ఆయనదే హవా

# మాయల్ మధు..!



- నేతల పేర్లు చెప్పి అడుగడుగునా భూ "అక్రమాలు
- భారీగా వెలుగులోకి వస్తున్న డబుల్ రిజిస్ట్రేషన్లు
- అక్రమ సొమ్మే ఎరగా మేయర్ పీఠంపై కన్ను
- అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్న బాధితులు
- పలుచోట్ల అర్బన్ ఎమ్మెల్యే పేరు ప్రస్తావిస్తుండడంపై అభిమానుల ఆగ్రహం

**అనంతపురం అర్బన్, రూరల్‌లో ఎక్కడ చూసినా మధు మధు మధు...**

**రూ. కోట్లు విలువైన భూమిని సైతం పావలా, దమ్మిడికే సొంతం చేసుకుని భూ యాజమాన్యాలను మోసం చేయడంలో ఇతనికి ఇతనే సాటి. పత్రికా రంగంలో అప్పట్లో పేపర్ వేసుకునే పనిలో ఉన్న ఇతను వక్రమార్గం పట్టి భూ "వక్ర పనులు చేశాడు. మొదట విలువైన భూమిపై కన్నేస్తాడు. భూ యాజమానులు స్థానికంగా లేకపోయినా, విజ్ఞానవంతులు కాకపోయినా ఇట్టే పట్టేస్తాడు. వారికి సంబంధించిన విలువైన భూమిలో ఏనాడు ఎన్నడూ లేని విధంగా ఏదో ఒక కళేబరం తెల్లవారు జామునే ప్రత్యక్షమవుతుంది.**

కథనం 3




అనంతపురం టౌన్, మేజర్ న్యూస్:







**అంతే ఇంకేముంది ఆయా సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని అస్మదీయ శిష్యులతో ఆ విలువైన భూమిని ఈయన పరం చేసుకుంటాడు. ఇదే కాక రిజిస్టర్ అయిన భూమిని రిజిస్టర్ కార్యాలయంలో కనిపించకుండా చేస్తూ మరో డబుల్ రిజిస్ట్రేషన్ చేయించి ఎందరినో మోసం చేసిన సందర్భాలు కోకోల్లలే. మాంత్రికుడి ప్రాణం చిలకలో ఉందో లేదో కానీ ఈ మధు ప్రాణం మాత్రం ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని డబుల్ ఎంట్రీలో ఉందని తెలిసింది.** 04

## 7న పెనుకొండలో ప్రజాదర్బార్

సోమందేపల్లి, మేజర్ న్యూస్ :

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 7న పెనుకొండలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి సవితమ్మ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో తెలుపుతూ ఈ నెల 7న సోమవారం ఉదయం 10గంటలకు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ ప్రజా దర్బార్ (సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున నియోజకవర్గ ప్రజానీకం ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బరితెగింపు..

- సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణ...
- చేష్టలుడిగి చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు...
- చర్యలకు ఉపక్రమించని డిఇఓ, ఆర్ ఐ ఓ...
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు..

03

జిల్లాలో మీట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే

## పెంపకం దారులకు ఎంతో లాభదాయకం

### శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్

08

## ధాన్యలక్ష్మి రూపంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పెన్నహెూ బిలంలో వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వయుజ శుద్ధ తదియ శనివారం ధాన్య లక్ష్మి రూపంలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు మూడోరోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉద్భవ అమ్మవారికి విశేష పూజలు శాస్త్రోప్తంగా నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తిని పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి దాన లక్ష్మి అలంకారంలో కొలువు తీర్చారు. అనంతరం ధాన్య లక్ష్మీ రూపంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య



మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి తరలించి అమ్మవారిని దర్శించుకుని, ఆమె ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో మాయగాడు..

### తండ్రి ఉద్యోగం.. కొడుకు అక్రమ వసూళ్లు..!

అనంతపురం, మేజర్ న్యూస్ :

**అనంతపురం మార్కెట్ యార్డ్ లో మాయగాడు వెలిశాడు. తండ్రి ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకుని కొడుకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యవహారం తీవ్ర ఆరోపణలకు దారితీస్తోంది. అసలు విషయానికొస్తే..**

మార్కెట్ యార్డులో వసూళ్లలో ఒక హవా నడుపుతున్నాడు. చిన్నాచితక వాహనాల నుండి బొలెరో, ఐచర్లు, లారీలు ఆపుతూ మార్కెట్ రుసుము అంటూ అక్రమ వసూళ్లతో చెలరేగిపోతున్నాడు. అధికారులను లోపరుచుకొని వచ్చిన దానిలో కొంచెం వారికి ఇస్తూ.. మిగతాది కాజేస్తున్నా డు. అంతేకాకుండా మార్కెట్ యార్డ్ బుక్కును నక్కలు తయారుచేసి దొంగ రిసీప్టులు రాయడంలో ఇతను దిట్ట. అలా చేసుకున్న సొమ్మును జూదాలకు పేకాటకు మద్యానికి బానిసైనట్లు తెలుస్తోంది. ఒక్కొక్కసారి అదే బుక్ ను అతని కుమారునికి ఇచ్చి వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇతని చేతిలో బుక్ అయితే ఇక అంతే సంగతులు అని వాపోతున్నారు.



## అన్నపూర్ణేశ్వరిగా జగదాంబ మాత



గుత్తి, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా అన్నపూర్ణేశ్వరిగా మాత జగదాంబ మాత శనివారం దర్శనమిచ్చారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో సేవాఘడ్ నందు మాత జగదాంబ అలయం లో శరన్నవరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మారుతి ప్రసాద్ జగదాంబ మాతను అన్నపూర్ణశ్వరిగా భక్తులకు దర్శనిమించారు. పూరవస్తు శ్రీనివాసాచార్యులు అద్వర్యంలో అలయ అర్చకులు మారుతీ ప్రసాద్ అభిషేకం, హెూమం, దూపదీపా నైవేద్యం తో కుంకుమార్చన వెదమాత్రలు మహమంగళహారతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో అలయప్రసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రస్టు ఫౌండర్, సభ్యులు హరి, లాల్ నాయక్, అయా ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## మట్కా, జూదం నిర్వహిస్తున్న ముగ్గురు అరెస్టు



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలో అమృత్ టాకీస్ వెనుక మాట్కా జూదం నిర్వ హిస్తున్న ముగ్గురుని శనివా రం అరెస్ట్ చేశారు. నిషేదిత మాట్కా నిర్వహిస్తున్నారని సమాచారం, రావడంతో సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ సురేష్ వేల్లి దాడులు చేయగా మాట్కా నిర్వహి స్తున్న శివకృష్ణ ప్రసాద్, తిరుమలేసు, బాలముని ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ధ ఉన్న రూ.40200లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఎయస్ఐ రామాంజినేయులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి కురుబ ఎర్రిస్వామి మృతి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం పరిధిలోని ఆది గాని పల్లికి చెందిన కురుబ ఎర్రిస్వామి శనివారం నల్లంపల్లి వద్ద ఆటో బోల్తా పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు ఆది గాని పల్లికి చెందిన కురుబ ఎర్రి స్వామి తన భార్య అనారోగ్యం ఉండడంతో కనేకల్ క్రాస్ నుండి రాయదుర్గానికి మందుల కోసం వెళుతుండగా నల్లంపల్లి వద్ద ఆటో బోల్తా పడి ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురుకు స్వల్ప గాయాలకు కాగా ఎర్రి స్వామి నీ రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు కురుబ ఎర్రి స్వామికి ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు కలరని కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## శ్రీ గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్నబుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రీ గాయత్రి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు పద్మావతి అమ్మవారకి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవి మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ గాయత్రి దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు శాస్త్రప్తముగా జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు శనివారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు గోవిందప్ప భార్య రమాదేవి (రామసాగ్రం), కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## వ్యక్తిత్వ వికాస శిక్షకులుగా ఎంపికైన వారికి సర్టిఫికెట్లు అందజేత

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : వ్యక్తిత్వ వికాస శిక్షకులుగా ఎంపికైన మన పట్టణానికి చెందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్గా శిక్షకులకు అక్టోబర్ 1, 2 తేదీలలో తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాదు లో జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమంలో పొందిన మన గుంతకల్లు పట్టణానికి చెందిన రాయల్ రాం బాబు, కె భువన్ కుమార్, కె నాగభూషణం, కె సురేష్, ఎస్ కాజామైనుద్దీన్ మరియు, కావలి ప్రశాంతి లకు ఇంపాక్ట ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఈ గంప నాగేశ్వరరావు చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది. వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా ఎంపిక అవ్వడం పట్ల మన గుంతకల్లు పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు అభినందనలు తెలపడం జరిగినది. వ్యక్తిత్వ వికాస శిక్షణ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి



విద్యార్థినీలకు సరి అయిన వ్యక్తిత్వ వికాసము అవసరమని అవగాహన కల్పిస్తూ తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కె మాధవి, నేషనల్ సెక్రటరీకె రామచంద్రుడు, మధురం 176 బ్యాచ్ ఇన్చార్జ్ కోటకొండ మహేంద్ర మరియు మెంటర్స్ను అందరూ మరియు పత్తి హిమబిందు అభినందించం జరిగింది.



## జాయింట్ సెక్రటరీగా పదోన్నతిపై వెళుతున్న డిసిఓకు ఘనంగా సన్మానం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురు కుల పాఠశాల ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ ఎ మురళి కృష్ణ, జాయింట్ సెక్రట రీగా పదోన్నతి పొందారు. పదోన్నతి పై వెళుతున్న మురళి కృష్ణ కు ఉమ్మడి జిల్లాలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకులు సిబ్బంది కురుగుంట గురుకుల పాఠశాలలో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఈయస్ కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న హాజరై డీసిఓ దంపతులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కొత్తగా ఇన్చార్జి డిసిఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఉదయశ్రీ కు శుభాకాంక్షలు తెలిపారు. తమ జిల్లా వాసికి రాష్ట్ర స్థాయిలో సేవలు అందించడం రావడం సంతోషంగా ఉందని జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మీరు.. మేము ప్రజల కోసమే ఉన్నాం!

⏩ మొదటి పేజీ తరువాయి

నిర్వహించి.. పలు సమస్యలపై చర్చించారు. ఈ ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. మనందరం ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలన్నారు. వారు వివిధ సమస్యలతో కార్యాలయాలకు వచ్చినప్పుడు.. మర్యాదపూర్వకంగా మెలగాలని.. అలాగే పార్టీలు అస్సలు చూడవద్దన్నారు. ముఖ్యంగా రైతులు విద్యుత్ పరంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని.. వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఎక్కడ మీకు సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావచ్చని.. కచ్చితంగా మీకు ఎలాంటి ఇబ్బందులు లేని వాతావరణం నియోజకవర్గంలో ఉంటుందని సునీత స్పష్టం చేశారు.

## బెలుగుప్ప మండలంలో భారీ వర్షం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో 56.2మిమీ అత్యధిక వర్షపాతం శుక్రవారం రాత్రి నమోదవడం జరిగింది. మండల వ్యాప్తంగా భారీ వర్షాలకు అన్ని గ్రామాలు వంకలు, కుంటలు, వాగులు పంట పొలాలు నీటిమయమయ్యాయని కంది పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. మండల వ్యాప్తంగా భారీ వర్షం కురియడంతో రబీ సాగుకు రైతుల సంసిద్ధమయ్యారు. దాదాపు మండల వ్యాప్తంగా 15000 ఎకరాలపైనే పప్పుశనగ వేయడం జరుగుతుందని పప్పుశనగ వేసే రైతులకు మంచి సమయంలో వర్షం రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



## సిపిఎం ప్రాంతీయ కార్యదర్శిగా రంగారెడ్డి ఎంపిక



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సిపిఎం ప్రాంతీయ కార్యదర్శిగా రంగారెడ్డి ఎంపికయ్యారు. స్థానిక కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్ సిపిఎం కార్యాలయంలో శనివారం మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, శ్రీనివాసులు ఉరవకొండ ప్రాంతీయ కార్యదర్శిగా రంగారెడ్డిని ఎంపిక చేశారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శిగా నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్, బెలుగుప్ప మండలాల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రంగారెడ్డి తెలిపారు. పేద ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వంతో పోరాటాలకు సిద్ధమవుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాంతీయ కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కార్యవర్గానికి, స్థానిక సిపిఎం నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మధుసూదన్, జ్ఞానమూర్తి, సీనప్ప, మురళి, రామాంజనేయులు నాయక్, వీరాంజనేయులు, రవి పాల్గొన్నారు.

## పెన్నహెూబిలం అభివృద్ధికి భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేయండి

### ఆలయ అధికారి సాకే రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు తీసుకున్న సాకే రమేష్ బాబును తెదేపా నాయకులు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మండల కన్వీనర్ విజయభాస్కర్, సీనియర్ నాయకులు నెట్టెం రాంబాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న పార్టీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆలయ అధికారి సాకే రమేష్ బాబును కలిసిన తెదేపా నాయకులు ఆయనను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని నాయకులు ఆలయ అధికారిని కోరారు. ముఖ్యంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన బ్రహ్మరథం తయారీని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని వారు ఆకాంక్షించారు. ఆలయాధికారి సాకే రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి సహెూదరులు పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సలహాలు సూచనలతో ఏడాదిలోపు బ్రహ్మరథం తయారీ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని, అందుకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు తనకు అందించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ తెదేపా కార్యనిర్వాణాధికారి ఆధ్వర్యంలో దేవస్థానం నందు ప్రతి శనివారం కొనసాగే ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమంలోతెదేపా నాయకులు పాల్గొన్నారు. అక్కడ స్వామి దర్శనార్థం వచ్చిన సమస్త భక్త జనానికి ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి జంగడి గోవిందు, చాబాల ఎర్రి స్వామి, దండా మల్లికార్జున, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు ఆన్ లైన్,ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ : సీఐ నాగ సునీత

**ఆఖరి తేదీ వరకూ వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోండి**





శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల, నార్పల, గార్లదిన్నె, బుక్కరాయ సముద్రం మండలాలకు సంబంధించి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 మద్యం దుకాణాలకు టెండర్లకు ప్రభుత్వం ధరఖాస్తులు ఈనెల 1నుండి9వ తేది వరకు స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ సీఐ సునీత తెలియజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా ఇంటి వద్దనుంచే ధరఖాస్తు చేసుకోవచ్చని,ఆఫ్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవలనుకున్న వారికి ఎక్సైజ్ ఆఫీసు నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తామని తెలియజేశారు.ఈ నెల 9 తేదీ వరకు దరఖాస్తులు ఇవ్వడానికి ఆఖరి తేదీగా ఆమె స్పష్టం చేశారు.ప్రభుత్వం అప్లికేషన్ ఫీజు 2లక్షలు చెల్లిం చాల్సి వుంటుందని తెలియజేశారు.లాటరీ పద్దతిలో షాపులు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. చివరి సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుగానే ధరఖాస్తులు సమర్పించుకోవాలని ఆమె సూచించారు. ఆఖరి 8,9 తేదీ వరకూ వేచి చూసి దరఖాస్తు చేద్దాం అనుకొని చివరిలో ఏవైనా టెక్నికల్ ఇబ్బందులు తలెత్తి దరఖాస్తు చేయలేని పరిస్తితి తెచ్చుకో కుండా ముందస్తుగానే దరఖాస్తు చేసుకోగలరని సూచించారు.శింగనమల మండలంలో 03, గార్లదిన్నె 04, నార్పల 04, బుక్కరాయసముద్రం 04 షాపులు మొత్తం 15 షాపులకు ధరఖాస్తులు ఆహ్వానించినట్లు తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఎక్సైజ్ సీఐ నాగ సునీత సెల్ నెంబర్ 9440902557 ,ఎక్సైజ్ ఎస్సై గురురాజ్ భట్ సెల్ నెంబర్ 6304682893లను సంప్రదించగలరని తెలియజేశారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ విఠల్‌రావ్‌కు న్యాయశాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం..



అనంతపురం మేజర్ న్యూస్: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ బి. హైదర్ వలి పర్యవేక్షణలో సమాచార హక్కు చట్టం, సూపరిపాలన విశ్లేషణ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఎస్కె యూనివర్సిటీ కణేకల్ మండలం గనిగెర గ్రామానికి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పూజారి విఠల్ రావ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వల్ల ప్రజాపాలనలో పారదర్శకత, జవాబుదారి తనం అభివృద్ధి చెంది సూపరిపాలనకు దారి తీస్తుందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వం నుండి ఎటువంటి సమాచారం అయినా తెలుసుకొనే హక్కు కలిస్తున్నారని తెలియజేశారు. విఠల్ రావ్ కు డాక్టరేట్ రావడం పట్ల పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేట్ కార్పొరేట్

# విద్యాసంస్థల బరితెగింపు..

**సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణ...**

**చేష్టలుడిగి చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు...**

**చర్యలకు ఉపక్రమించని డిఇఓ, ఆర్ ఐ ఓ...**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు...**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గుణాత్మక విద్యలో సృజనాత్మకతను నేర్పించాల్సిన విద్యాసంస్థలు ర్యాంకుల పందేరంలో బట్టి చదువులకు మాత్రమే పరిమితం కావడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వర్కింగ్ డేస్ లో ఎలాగో ఉదయం నుండి సాయంత్రం వరకు తరగతి గదులకే పరిమితమవుతున్న విద్యార్థులకు అప్పుడప్పుడు వచ్చే సెలవ రోజులలో కూడా స్వేచ్ఛ లేకుండా పోతుంది. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని.. కాస్త ఆటవిడుపు ఉంటేనే వారు రిఫ్రెష్ కావడం ద్వారా సృజనాత్మకత పెంపొందుతుందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. అయినా.. విద్యాసంస్థల మధ్య నెలకొన్న పోటీ క్రమంలో ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తమ ర్యాంకుల సాధనాలుగా చూస్తున్నాయి. తాజాగా దసరా సెలవులు ప్రారంభమైనప్పటికీ అనంతపురం జిల్లా కేంద్రంలోని శ్రీ మేధా, శ్రీ చైతన్య, నారాయణ తదితర కళాశాల యాజమాన్యాలు, ప్రసాద్, గుడ్ చిల్డ్రన్ వంటి పాఠశాలలు తరగతులు నిర్వహించాయి. ప్రసాద్, గుడ్ చిల్డ్రన్ పాఠశాలలు అయితే తెలివి మీరి మరి ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నాయి. దీంతో విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థల తీరును తూర్పారపడుతూ తరగతులను బహిష్కరించారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం సబబు కాదని తెలిసినప్పటికీ సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారిని, ఆర్ ఐ ఓ చర్యలకు ఉపక్రమించలేదు. వారు చేష్టలుడికి చూస్తున్న కారణంగానే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు బరితెగిస్తున్నాయని విద్యార్థి నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా.. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో వరలక్ష్మి, ఆర్ ఐ ఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంది.



**ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం.. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి**



జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ మేధా వంటి విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఆయా విద్యాసంస్థల వద్దకు వెళ్లి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరించామని.. పునరావృతమైతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కుళాయి స్వామి హెచ్చరించారు.

**జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం.. జనసేన విద్యార్థి విభాగం సిద్దు..**

సెలవ రోజుల్లో కావాలని విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయంటే జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే. తరగతులు నిర్వహించిన తమపై చర్యలు తీసుకోరు అన్న ధైర్యంతోనే ఆయా విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయి. తక్షణమే తరగతులు నిర్వహించిన విద్యాసంస్థలపై డిఇఓ, ఆర్ఐఓ చర్యలు తీసుకోవాలని సిద్దు డిమాండ్ చేశారు.

**జిల్లా విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించాలి.. ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి..**



రాష్ట్ర విద్యాశాఖ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో పాఠశాలలు నిర్వహిస్తున్నారు అంటే అందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించాలని పృథ్వి డిమాండ్ చేశారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహణ పునరావృతమైతే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం.

**బరితెగింపునకు పరాకాష్ట.. విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు వినోద్..**



రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేకాతర్ చేస్తూ తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల బరితెగింపునకు ఇది పరాకాష్ట. జిల్లా విద్యాశాఖ అధికారుల మెతక వైఖరి కారణంగా సెలవు రోజుల్లో కూడా విద్యార్థులకు విరామం లేకుండా పోతోంది. తక్షణ చర్యలు తీసుకొని పక్షంలో ఉద్యమిస్తామని వినోద్ కుమార్ హెచ్చరించారు.

## హరిత జిల్లాగా మార్చడానికి కృషి..

**వడివడిగా అడుగులు వేస్తున్న ఏజీ అండ్ పి ప్రథమ్ సంస్థ**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ, ప్రశాంతి నిలయం, పుట్టపర్తిలోని గృహాలకు పైప్డ్ నేచురల్ గ్యాస్, అనంతపురం – కడప ప్రాంతంలో రవాణా వాహనాలకు సిఎన్జి ని సరఫరా చేయడానికి ప్రత్యేకమైన కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ను డీ–కంప్రెసర్ యూనిట్ తో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాంతాలలో అనుసంధానించబడిన గ్రిడ్ లైన్ సహజ వాయువును దాదాపు 1500 గృహాలకు తీసుకువెళ్తుందని స్థానిక నివాసితులు దాని విభిన్న ప్రయోజనాలను పూర్తి స్థాయిలో పొందేందుకు వీలు కల్పిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ – మేనేజింగ్ ట్రస్టీ, ఆర్.జె.రత్నాకర్ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న, తో పాటుగా ఏజి, పి ప్రథమ్ సంస్థ సీనియర్ మేనేజ్మెంట్ బృందం చిరదీప్ దత్తా, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఏజి అండ్ పి ప్రథమ్ సుశీల్ జాద్, ప్రెసిడెంట్, జనరల్ కౌన్సెల్, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ పాల్గొన్నారు. ప్రతి గృహ గ్యాస్ లైన్ ను గరిష్ట సౌలభ్యం అందించే రీతిలో రూపొందించడం జరిగిందని, మెరుగైన భద్రత కనిష్ట నిర్వహణ జీరో లీకేజీ నమ్మకమైన ఇది అందిస్తుందని సంస్థ డిప్యూటీ రీజినల్ హెడ్ చిరాగ్ పటేల్ అన్నారు.

## 7న డిఆర్‌డిఏ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్, రూరల్ మండలం ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 7న డిఆర్డిఏ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు అనంతపురం రూరల్ మండలం తహశీల్దార్ మోహన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం అర్బన్, రూరల్ మండల ప్రజలు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకొని అర్జీలను అధికారులకు అందజేయాలని ఆయన తెలియజేశారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ పార్వతి దేవి



**తాడిపత్రి మేజర్ న్యూస్:**పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం మూడో రోజున పార్వతీ దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పార్వతి దేవి అమ్మవారి కి ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల పూలతో అర్చకులు అలంకరించారు. అమ్మవారిని భక్తులు కనురాల దర్శించుకున్నారు.

## శ్రీ వేద గాయత్రి దేవాలయంలో వైభవంగా శరన్నవరాత్రులు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో విజయదశమిని పురస్కరించుకొని శరన్నవరాత్రులు ఆయా దేవాలయాల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శరన్నవ రాత్రుల్లో భాగంగా పట్టణంలోని సంజీవ నగర్ లో వెలసిన శ్రీ వేద గాయత్రి దేవాలయం నందు గాయత్రీదేవి మూడో రోజు శనివారం గాయత్రీ దేవి గా సాక్షాత్కరిస్తుంది. వేదమాతగా ప్రసిద్ధి పొందిన ఈ తల్లి .. ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ భక్తులను అనుగ్రహిస్తుంది. పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠాన దేవత అయిన గాయత్రీదేవిని పూజిస్తే సకల ఉపద్రవాలూ తొలగుతాయనీ, బుద్ధి తేజోవంతం అవుతుందని భక్తుల నమ్మకం. వంగ, ఆకుపచ్చ, బంగారు వన్నెల చీరల్లో కొలువుదీరిన అమ్మ ను భక్తులు కనులారా దర్శించుకున్నారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం స్వామివారిని భాజా భజంత్రీలు నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. నరసింహ స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమంటపములో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కొండ దిగువన కొలువైన ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మూడవరోజు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ అండ్ ఫౌండర్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఆశ్వయుజ శుద్ధ తదియ శనివారం వేకువ జామునే ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి అన్నపూర్ణాదేవి అలంకారంలో కొలువు దీర్చారు. అనంతరం అన్నపూర్ణాదేవి రూపంలో కొలువైన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకం, విశిష్ట అర్చనలు, విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ చైర్మన్ కొత్త శరత్ మాట్లాడుతూ ఉష వాళ్ళ భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. దేవాంగుల ఆరాధ్య కుల దైవం అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు మహిళలు చౌడేశ్వరి దేవిని దర్శించుకుని, అమ్మ ఆశీర్వచనం తీసుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో సత్య చౌడేశ్వరి దేవి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవరోజు శనివారం నరసనాయని కుంట సత్య చౌడేశ్వరి దేవి అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తుల కొంగుబంగారంగా విరాజులుతున్న అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాయల్ మధు..!



▸▸ మొదటి పేజీ తరువాయి

**ప్రభుత్వం ఏదైనా అర్బన్‌లో ఆయనదే హవా అంట?**

ఏ పార్టీ అధికారంలో ఉంటే స్థానికంగా ఆయా రాజకీయ నేతలను పట్టుకుని, వారి ఫ్లెక్సీలు వేస్తూ నేను వారి మనిషిని, నేను చెప్పినట్లు వారు వినాల్సిందే అన్నట్లుగా ఆయన ఇంటికి అప్పుడప్పుడు ఆ ప్రజా ప్రతినిధులను పిలిపించుకుంటూ ఏ మాయ చేస్తాడో గానీ వారినే అడ్డంగా పెట్టుకుని సమాజంలో భూ"మాయలు మాత్రం అడ్డు, అదుపు లేకుండా చేయడంలో నేనే దిట్ట అనేలా పలువురు వద్ద ఈయన ప్రస్తావించడం కనిపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు అప్పటి ఎమ్మెల్యే వారి సోదరులతో చెట్టా పట్టాల్ వేసుకున్నట్లుగా ఫ్లెక్సీలు అప్పుడప్పుడు కార్యక్రమాల్లో ఫోటోలు దిగి ఎన్నో వక్ర కార్యాలు వెలగబెట్టాడని తెలిసింది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఓడిపోవడంతో ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుపాటిని కాకా పట్టే పనిలో ఉన్నాడని తెలిసింది. ఇప్పటికే ఈ మాయల్ అర్బన్‌కు తానే కాబోయే మేయర్ అంటూ ఓ రూ.5 కోట్లు ఎమ్మెల్యేకి తాయిలాల కింద సమర్పించేలా డీల్ సెటిల్ చేసుకున్నట్లుగా పలువురు వద్ద ప్రస్తావించడం కనిపిస్తోంది. ఈయన ఏమి చెబితే అదే అర్బన్ ఎమ్మెల్యే తల ఊపాల్సిందేనని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు ఇంటికి రావాల్సిందేనని ఉండడాన్ని ఎమ్మెల్యే అభిమానులు సైతం గమనిస్తూ ఆయన దృష్టికి తీసుకెళ్లారని తెలిసింది.






అందించడం విశేషం.

### భారీగా వెలుగులోకి వస్తున్న డబుల్ రిజిస్ట్రేషన్ ఉదాహరణకు కొన్ని పరిశీలిస్తే...

ఈ మధు మాయల్ నారాయణపురం పొలం సర్వే నెంబర్ 170 లో ప్లాట్ నెంబర్ 102 హీరో రామాంజనేయులు తమ్ముడితో జిపి చేయించుకుని సెకండ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే జిపి ఇచ్చిన అతను కూడా చనిపోయాడు. కానీ ఫస్ట్ ఓనర్‌ని భయపెడుతున్నాడని తెలిసింది. ఈ ప్రాంతంలో మొత్తం వాళ్ళవే 4ప్లాట్స్ ఈ కథనంలోని మాయల్ ఆయన భార్య పేరు మీద కూడా ప్లాట్లు చేసుకున్నాడు. అదేవిధంగా కళ్యాణదుర్గం రోడ్డు స్టేట్ బ్యాంకు పక్కన ఓ 15 సెంట్లు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేరు మీద డబుల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిసింది. ఇదే విషయంపై 'మేజర్ న్యూస్' కాపును వివరణ కోరగా తనకు ఆ ప్రాంతంలో భూమి లేదని ఈ మధు ఎవరో తనకు తెలియదని చెబుతున్నాడు అయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ 'మేజర్ న్యూస్' కార్యాలయానికి విశ్వసనీయ వర్గాలు



అప్పుడు అలా వైసిపి నేతల ఫ్లెక్సీ తో సేవ చేస్తున్నట్లు కలరింగ్...

### ఇలాగే చెప్పుకుంటూ పోతే...

సర్వే నెంబర్ 216లో రాచానపల్లిలో అశ్వథ నారాయణ భూ యాజమాన్యంతో కలిసి వెంచర్ లోని రోడ్లు కూడా ప్లాట్లుగా మార్చి , రెండు మూడు ప్లాన్లు మార్చి అక్కడ అందరిని మోసం చేశాడు. అదేవిధంగా కక్కలపల్లి పొలంలో కూడా సర్వే నెంబర్ 10,11,12లో భూ యాజమాన్యంతో కలిసి ఫ్లాట్లు అమ్మేసి నాలుగు సెంట్లను మూడు సెంట్లుగా మార్చి మోసం చేశాడనీ, అనంతరం రూరల్ పాపంపేట పొలం సర్వేనెంబర్ 125/3లో 15 సెంట్లు కోమటి వాళ్లది బెంగళూరులో ఉన్నారని గుర్తించి స్థానికంగా లేరని గమనించి తన పరం చేసుకున్నాడని తెలిసింది. ఇదంతా ఒక ఎత్తు అయితే సర్వేనెంబర్ 153/2లో మతిస్థిమితం లేని వ్యక్తితో రిజిస్ట్రేషన్, అదేవిధంగా సర్వేనెంబర్ 125 /3 లెటర్‌లో ఐదు సెంట్లు గ్యాస్ నాగరాజు కుమారులు మతిస్థిమితం లేని వ్యక్తులతో సంతకాలు పెట్టించుకుని తన పరం చేసుకున్నాడనీ తెలిసింది.



ఇందులో కొందరు నేరచరిత్ర ఉన్న వ్యక్తులుగా అనుమానం

ఇప్పుడు ఇలా .. తనకు సంబంధించిన కొందరు వ్యక్తులకు కండువాలు వేయించి టిడిపిలో చేరుతున్నట్లుగా...

### నేర చరిత్ర కలిగిన వ్యక్తులతో తిరుగుతూ ..

వక్ర బుద్ధితో వక్ర పనులు చేసి అప్పనంగా వచ్చిన ఆ సొమ్ముతో అనంతపురం రూరల్ పరిధిలోని ఇంటర్ కళాశాల సమీపంలో ఒక ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకొని బెంగళూరు బేబీతో విలాస జీవితం, నేర చరిత్ర కలిగిన ఇతర రాష్ట్రాల వ్యక్తులతో తిరుగుతూ సమాజంలో గౌరవంగా బతుకుతున్న పలువురు వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేశారని కూడా తెలిసింది. అంతెందుకు ఇటీవల 'మేజర్ న్యూస్' లోతుగా ఈ మాయల్‌పై పరిశీలన చేస్తున్న సందర్భంలోనే తమ బృందంలోని ఇద్దరు పాత్రికేయులను భూమిపై లేకుండా చేస్తామంటూ కూడా బెదిరించడం జరిగింది. ఏది ఏమైనా ఈ మాయల్ మధుపై చట్టపరంగానే ఆయనపై నమోదైన భూ ఎఫ్ఐఆర్ కాపీలకు సంబంధించి ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, 'మేజర్ న్యూస్' మాత్రం ఇక రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు సంబంధించిన పక్కా ఆధారాలతో రాయడం ఆపదని పాఠకులకు సవినయంగా తెలియజేస్తున్నాము.

## అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు..

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకటరమణ

**ఘనంగా సన్మానించిన బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళీధర్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో దేవి చరణ్ నవరాత్రుల్లో భాగంగా మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకటరమణ అమ్మవారిని దర్శనం చేసుకున్న సందర్భంగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఆయనను బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్, డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాటం, కూచిపూడి నృత్యాలు ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వడ్డే వెంకటాద్రి, గోల్డ్ భాష, పాలకవర్గ సభ్యులు భాస్కర్, మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణ కుమార్, బావి గడ్డి రమణయ్య, సుంకర రమేష్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్వేచ్ఛ

– స్థానిక నాల్గవ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో దుకాణాల్లో తనిఖీలు

– మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని సూచించిన అధికారుల బృందం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్ పర్యవేక్షణలో ఎస్సై విజయ భాస్కర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాధా రమాదేవి, ఎం సుజాత... డిఎల్ఎస్ఎ శాఖకు చెందిన విక్టోరియా హిల్ మరియు ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ప్రొడక్షన్ అధికారి చంద్రకళ, పరిమళ సోహెల్ లు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. స్థానిక కళ్యాణదుర్గం రోడ్డు, బళ్ళారి రోడ్డు, ఆజాద్ నగర్ మరియు బెంగళూరు సర్వీస్ రోడ్ల ఇరువైపులా ఉన్న మోటార్ మెకానిక్ షాపులు... గుజరి షాపులలో 14 సంవత్సరముల లోపు బాలురు పనిచేయుట నేరమని సూచించారు. మైనర్లను పనిలో పెట్టుకొనుట వారి హక్కులకు భంగం కలిగించుట నేరమని తెలియజేయడంతో పాటు మైనర్ల కోసం వెదకారు. అంతేకాకుండా లేబర్ ఆఫీసర్ సూచనల మేరకు కార్మికుల భద్రత కొరకు ఈ %వ-శ్రామ్‌తీఘ్మ% పోర్టల్ నందు నమోదు చేసుకుని ప్రభుత్వము నుండి అసంఘటిత కార్మికులకు వచ్చేటువంటి ప్రయోజనాలను గురించి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాధా రమాదేవి వివరించారు. బాలల హక్కుల గురించి చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం వారు మాట్లాడారు. మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని అధికారుల బృందం సూచించారు.

## సిఎం సహాయనిధికి రూ.50 వేలు చెక్కు అందజేత



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : బుడమేరు ఉప్పొంగి ఉధృత ప్రవాహానికి అతలా కుతలమైన విజయవాడ వరద బాధితులను ఆదుకొనేందుకు ముఖ్య మంత్రి సహాయని ధికి మండల టీడీపీ యువ నాయకుడు ఇనగలూ రు సిద్దా చలపతి నాయుడు రూ. 50 వేల చెక్కును మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పల్లె రఘు నాథరెడ్డి కి అంద జేశారు.అనంతపురంలోని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి నివాసంలో శనివారం చెక్కు అందజేసారు. ఈ మేరకు సిద్దా చలపతి నాయుడు మాట్లాడుతూ వరద లతో విజయవాడ ప్రాంత ప్రజల జీవనం అస్తవ్యస్తంగా తయారైందని వరద బాధితులను ఆదు కునేందుకు అప్పట్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి చొరవ, కృషి, అమో ఘం అన్నారు. వరద బాధిత కుటుంబాలను ఆదుకొనేందుకు తనవంతు సాయంగా ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు చెప్పారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపు మేరకు ధాతలు సేవాభావంతో మరింత స్పందించాలని ఆయన కోరారు. పల్లె కు చెక్కు అందజేసిన వారిలో సాకివేల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గంధంతో దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు



కదిరి, మేజర్ న్యూస్ అమడగూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో మూడో రోజు శనివారం భక్తు లకు గంధంతో దర్శ నమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త పొట్లా పురుషోత్తమ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యం లో ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు కొంగు బంగారమై విరాజిల్లె శ్రీ చౌడేశ్వరి అమ్మవా రిని ప్రత్యేక పూలతో అలంకరించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారికి పట్టు వస్త్రా లతో పాటు, దీపారా ధన గావించి భక్తులకు శ్రీ చౌడేశ్వరి అమ్మవారు దర్శన మిచ్చారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని దివ్య అలంకరణలతో అమ్మవారి దర్శనం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విజయదశమి పర్వదినాలలో భాగంగా శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కన్యకా పరమేశ్వరి అమ్మ వారు కలియుగ దైవం వెంకటేశ్వరుని దివ్య అలంకరణలతో భక్తులకు దర్శనమి చ్చారు. ప్రతి ఏటా స్థానిక



ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమే శ్వరి దేవాలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహి చడం జరుగుతోంది. అందులో భాగంగా ప్రతిరోజు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లతో ఏర్పాటుచేసి తెల్లవారుజాము నుండి అభిషేకాలు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వ హించడం జరుగు తోంది. ఈ కార్యక్రమా నికి హాజరయ్యే భక్తాదులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతోంది.

# ఉచిత ఇసుక విధానంపై సమగ్ర పర్యవేక్షణ ఉండాలి : ఆర్డీఓ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానం పై రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల సమగ్ర పర్యవేక్షణలో ఎటు వంటి అవి నీతి అక్ర మాలకు చోటు లేకుండా పారదర్శ కంగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని ధర్మవరం ఆర్డిఓ మహేష్ పేర్కొ న్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో డిప్యూటీ తహసిల్దార్ నారాయణ స్వామి, ముదిగుబ్బ సీఐ శ్యామ్ రావు, సిబ్బం దితో ఇసుక విధానంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్ర భుత్వం ప్రకటించిన ఇసుక విధానం మేరకు ఇసుక సరఫరా జరిగేలా, ఎటువంటి అవినీతి ఆరోపణలకు తావు లేకుండా ఇసుక అవసరమైన అందరికీ ఇసుక అందించేలా తగు చర్యలు తీసు కోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించడానికి ప్రయ త్నించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. ఎటువంటి అనుమ తులు లేకుండా ఇసుకను అక్రమం గా తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలన్నారు. పారదర్శకంగా ఇసుక సరఫరా జరిగేలా రీచ్ ల వద్ద, పాయింట్ల వద్ద, తనిఖీ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా, పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయా లన్నారు. ఇసుక తరలించే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. అనుమతి పత్రాలు తీసుకున్న వారికి మాత్రమే ఇసుక అందించాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత సమయం లో ఇసుక సరఫరా చేపట్టాల న్నారు, మైనింగ్, రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వ యంతో పనిచేయా లని తెలిపారు. అంతకు మునుపు మండల పరిధిలోని ఉప్పలపాడు, కొడవం డ్లపల్లి ఇసుక రీచ్ లను పరిశీలించి అక్కడి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజే శారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

– మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ



పరిగి మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో కక్షలు జోలికి వెళ్లకుండా ప్రశాంత వాతావ రణంలో జీవనం సాగించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకో వాల్సిన అవసరం ఉందన్నారు మండల కేంద్రమైన పరిగిలో శనివారం విధాన్ పే సమాధానం పేరిట మహిళా న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఏడిజే మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరితో తోపాటు ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్న వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు బాధితు లు తెల్ల కాగితంపై తమ సమస్యను తెలియ జేస్తే అందుకు అనుగుణంగా నోటీసులు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు అదేవిధంగా తల్లి దండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు కేవలం విద్యాభ్యాసం పైనే కాకుండా సమాజ బాధ్యతలపై కూడా పిల్లలు దృష్టి సారించేలా చూడాలన్నారు అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న మోసాలను గుర్తెరిగి ఎప్పటికప్పుడు చైతన్యవంతులు కావాలన్నారు కాగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం పై పట్టుదలకు వెళ్లకుం డా రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరిం చుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుంద న్నారు . ఇందులో భాగంగా రిసోర్స్ పర్సన్ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్ సైబర్ నేరాలు సెల్ ఫోన్ లను ఏ మేరకు ఉపయోగించాలి, పిల్లలు తప్పు చేస్తే తల్లిదండ్రుల బాధ్యత, ఘర్షణ కేసుల్లో ఇరుక్కుంటే ఎదురయ్యే ఇబ్బందులు తదితరా అంశాల గురించి వివరించగా మరో రిసోర్స్ పర్సన్, సీనియర్ న్యా యవాది కళావతి గృహహింస, బాల్య వివాహాలు, ఫోక్సొ చట్టం, మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. సీనియర్ న్యాయ వాది గోపాలకృష్ణ మోటార్ వెహికల్ చట్టం గురించి మహిళలకు వివరిం చారు. 18 ఏళ్లలోపు పిల్లలు వాహనాలను నడపరాద న్నారు. అలా చేస్తే పిల్లలతో పాటు తల్లిదం డ్రులు కూడా శిక్ష అనుభవించాల్సి ఉంటుం దన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తప్పనిస రిగా బీమా సౌకర్యం పొందాల న్నారు. ఎమ్మార్వో హసీనా సుల్తానా మాట్లాడు తూ మహిళలు యువతులు మహిళల హక్కులు చట్టాలు అంశాలపైన పట్టుసాధించి అన్యా యాలను ఎదిరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అనంతరం మండల రిసోర్స్ పర్సనల్గా వకీలా, చంద్రకళను ఎంపిక చేశారు అదేవిధంగా మహిళలకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా సుల్తానా సీఐ రాఘవన్ ఎపిఎం రామేశ్వర్ రెడ్డి లోక్ అదాలత్ సిబ్బంది శారద హేమావతి మండల సమాఖ్య ప్రతినిధులు సిద్దమ్మ శశికళ జ్యోతి శృతి ముత్యాలక్క తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

– మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో దివాకర్‌బాబు




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను ప్రజలందరికి చేరే విధంగా పనిచేద్దామని, ప్రభుత్వం చేపట్టిన స్వరాంధ్ర 2024లో ప్రజలందరిని భాగస్వామం చేయాలని ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 13వ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుజ్జుల వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహిం చారు. సమావేశంలో తొలుత మండలంలోని వైద్యం, వ్యవసాయ, ఐసీడీఎస్, వెలుగు,ఆర్డబ్ల్యూఎస్, వెటర్నరీ,హార్టీకల్చర్, విద్యాశాఖ, ఉపాధి హామీ పథకం,పౌరసరఫరాల శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో పూర్తయిన, చేపడుతున్న ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలోని సేవల్లో ఏవైనా సమస్యలుంటే తెలియజేయాలని ఎంపీపీ గుజ్జుల వరలక్ష్మి, ఎంపీడీవో దివాకర్ లు ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు తెలియజేశారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి చంద్రకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోటా పోటీగా ఏడిసిఏ రూరల్ క్రికెట్

**ఏరియా టీమ్ లీడర్ శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్.**




**ధర్మవరం టౌన్ న్యూస్** ఆర్ డి టి ద్వారా ఏడీసీఏ నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్ మ్యాచ్ హోరాహోరీగా జరిగాయి అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీం లీడర్ శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా ధర్మవరంలో హిందూపురం అండర్-16 అమ్మాయిలు జట్టు, ధర్మవరం అండర్-16 అమ్మాయిలు జట్టు తలపడ్డ ఇందులో టాస్ గెలిచి, బ్యాటింగ్‌కు దిగిన హిందూపురం జట్టు 30 ఓవర్లలో 165 చేసింది అని తెలిపారు..హిందూపురం జట్టులోని కార్తీక 77 పరుగులతో సత్తా చాటింది అని,ధర్మవరం జట్టు బౌలర్ చందన 2 వికెట్లు తీసింది అని, తదుపరి బ్యాటింగ్‌కి దిగిన ధర్మవరం జట్టు 19 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించడం వల్ల ధర్మవరం జట్టు 7 వికెట్లు తేడతో విజయం సాధించడం జరిగిందన్నారు. ధర్మవరం జట్టులోని హస్విత 5 5 పరుగులు చేసి జట్టుని విజయానికి దోహదపడింది అని తెలిపారు. తదుపరి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ చౌక ధాన్యం దుకాణాలు ప్రారంభం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి.**




**ధర్మవరం టౌన్ న్యూస్::** పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ నాగుల బావి వీధిలోని లల్లి భగవాన్, 29 వ వార్డు డిఎల్ఆర్ కాలనీలోని సరితాళ దస్తగిరి, 32వ వార్డు గిర్రాజ కాలనీలోని సాయినాథరెడ్డిల నూతన ప్రభుత్వ చౌక ధాన్యం దుకాణాలు (ఎఫ్ పి) లను ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయా వార్డులోని మహిళలు తండోపతండాలుగా వచ్చి హారతులు పెట్టి ఘనంగా స్వాగతం పలికారు. డీలర్గా అవకాశం ఇచ్చిన జనసేన పార్టీ వారికి, డీలర్లు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు నిత్యవసర సలకు ఇవ్వడంలో ఎలాంటి అవకతవకలు ఉండరాదని, ప్రతి ఒక్కరూ మంచి గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలని తెలిపారు. తదుపరి ఆ వార్డులోని కొంతమంది వృద్ధులు తమకు అన్ని అర్హతలు ఉన్నా కూడా పెన్షన్లు రాలేదని కంటితడి పెట్టడంతో, స్పందించిన చిలకం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేలా తప్పక పంపిణీ చేస్తానని తెలిపారు.

**ఆర్ సి జి మాలును ప్రారంభించిన చిలకం**

పట్టణంలోని కే పి టి వీధి వరలక్ష్మి థియేటర్ నందుగల ఆర్సిజి మాల్ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఆ నాణ్యమైనటే మాలుకు మంచి గుర్తింపు వస్తూ దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. తదుపరి రెస్టారెంట్ లోని పలు వంటకాల రుచులు చూసి తృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఆర్సిజి మాలను సందర్శించి మాల్ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిరుపతిలో సొంత**

# డెయిరీ ఏర్పాటు చేయండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారాల్లో కల్తీ జరిగిందని విమర్శలకు పరిష్కారం తిరుపతిలో సొంత డైరీ ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ముందుకు సాగుతున్నారని ఇది కూడా ధర్మాన్ని పాటించడంలో భాగమని సోమందేపల్లి యువ నాయకుడు శివకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం అతను మాట్లాడుతూ కోట్లాది మంది భక్తులు వేల కోట్ల ఆస్తులు ఉన్న తిరుమల పుణ్యక్షేత్రంలో సొంతంగా డెయిరీ లేకపోవడం వల్లనే ఈ సమస్యలు వస్తున్నాయి. లడ్డు ప్రసాదం సహా, పూజా నెయ్యి కూడా అపవిత్రం అవుతుంది. అందుకే సొంత డెయిరీ ఏర్పాటు చేయాలని లక్ష ఆవులతో తిరుమలలో సొంతగా డెయిరీ ఏర్పాటు చేస్తే రోజుకి కనీసం 10 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని తద్వారా 50వేల కిలోల వెన్న ఉత్పత్తి ఉంటుందని, దీని ద్వారా రోజుకి సుమారుగా 30వేల కిలోల నెయ్యి సొంత డైరీ ద్వారా సాధ్యమవుతుంది. ఈ మేరకు లక్ష గోవులతో గోశాల ఏర్పాటు చేస్తే 10వేల మందికి ఉపాధి కల్పించవచ్చని వీలైతే యాదవ సామాజికవర్గం నుండి తీసుకుంటే గో సేవకులుగా సమర్థవంతంగాఆసక్తిగా పని చేయగలరని సూచించారు. తిరుమల ధార్మిక సంస్థ ఇక్కడ వ్యాపారాలు, ఇతర కార్యక్రమాలు సబబు కాదు. గోవులను పెంచి, డెయిరీ నిర్వహించడం కూడా ధర్మ ప్రచారంలో భాగమే. దీనిపై వెంటనే ప్రభుత్వం పునరాలోచన చేసి చర్యలు తీసుకోవాలని ముందుకు వస్తున్న దాతలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించాలని దీనిపై కాలయాపన చేయడం మంచిది కాదని ఆయన తెలియజేశారు.

**శ్రీ వెంకటేశ్వరస్వామి**

# అలంకరణతో వాసవి మాత



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని శ్రీ కన్యాకా పరమేశ్వరీ దేవాలయంలో శనివారం దేవీ శరన్నవరాత్రులలో మూడవ రోజు శ్రీ వాసవి మాత వెంకటేశ్వరస్వామి రూపంలో దర్శనం ఇచ్చారు. వెంకటేశ్వర స్వామి రూపంలో అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు అమ్మవారిని తొమ్మిది రోజులు వివిధ అలంకరణ లతో అలంకరించి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్థానిక ఆర్య వైశ్యులు సాయంకాలం భజనలు, సంకీర్తనలు చేశారు.

**శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు :** మండల కేంద్రంలో వెలసిన తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఈశ్వరయ్య సమక్షంలో శరన్నవరాత్రులలో భాగంగా మూడవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున దేవాలయమునకు విచ్చేసి వివిధ రకాలుగా అమ్మవారికి దీపారాధనలు చేశారు. ప్రత్యేక దీపాలతో అమ్మవారిని వెలిగించారు. దేవాలయం నకు విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య భక్తాదులు పెద్ద ఎత్తున మహిళలు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

**సుబ్రమణ్య స్వామి రూపంలో అంబా భవాని :** శరన్నవరాత్రులలో భాగంగా మూడవ రోజు శ్రీ సుబ్రమణ్య స్వామి రూపంలో శ్రీ అంబా భవాని దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి మహా మంగళ హారతి ఇచ్చి దేవాలయమునకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్థానిక ప్రజలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రూపంలో ఉన్న అంబా భవాని మాతను చూడడానికి భక్తులు తరలివచ్చారు.

**వన్య ప్రాణుల**

# సంరక్షణ పట్ల అవగాహన సదస్సు..

**- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి.**



**ధర్మవరం టౌన్ న్యూస్:**పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఎన్.ఎస్. ఎస్. విభాగాలతో పాటు అటవీ శాఖ (బుక్కపట్నం) వారి సంయుక్త సౌజన్యం తో స్వర్ణాంధ్ర2047లో అంతర్భాగంగా చివరి రోజు కార్యక్రమంగా వన్య ప్రాణుల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా - బుక్కపట్నం అటవీ క్షేత్రంనుండి ఫారెస్ట్ డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె. హుసేనప్ప విచ్చేశారు . విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ వన్య ప్రాణుల, జంతువుల పట్ల ప్రేమ, దయతో మెలగాలని , అటవీ సంపదను సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా వాటికి అవసరమైన మంచి వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ఫిజిక్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి పావని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. బి. గోపాల్ నాయక్ పర్యవేక్షణ లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది అక్కులప్ప, సునంద, పుల్లప్ప, అధ్యాపకులు త్రివేణి , చిట్టెమ్మ, షమీవుల్లా, కిరణ్ కుమార్ , భువనేశ్వరి, హైమావతి, పుష్పవతి , సరస్వతి బి. ఆనంద్, మీనా, నాగరాజు. ధనుంజయ, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండని బాలురలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని ఎస్సై రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్ఐ రమేష్ బాబు, జిఎం ఎస్ కె, ఐసిడిఎస్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లతో కలిసి గ్రామంలో ఉన్న మెకానిక్ షాపులు, వెల్డింగ్ షాపులు, హోటల్ లలో తనిఖీలు చేశారు. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో ఉంచుకోకూడదని తెలియజేశారు. అలా ఎవరైనా పనిలోకి ఉంచుకుంటే చైల్డ్ లేబర్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని శాఖా పరమైన శిక్ష హరోలు అవుతారని వివరించారు.

## చినుకు పడితే చిత్తడే చిత్తడి!

**-రహదారులపై దృష్టి సారించని అధికారులు, పాలకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మండ్లి గ్రామంలో ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షాలకు రహదారులపై నీరు నిలిచి బురద మయంగా మారుతుంది. దీంతో ముద్దపుకుంట, జూల కుంట, కొల్లకుంట వెళ్లే గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే గుంతలు ఆపై వర్షపు నీరు నిలువ ఉండడంతో రహదారులన్నీ బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలియజేశారు. నీరు నిలిచి ఉండటంతో గుంతలు కనపడక పోవడంతో పలు మార్లు ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి గుంతలు పడిన రోడ్డును మరమ్మతులు చేసి వెంటనే రోడ్డును వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇన్సూరెన్స్‌కోసం పంట కోత ప్రయోగం తప్పనిసరి - ఏవో



పరిగి మేజర్ న్యూస్ : రైతులు తమ పొలాల్లో వేసుకున్న పంటను పంట కోత ప్రయోగం ద్వారా దిగుబడిని నమోదు చేయించుకోవాలని తద్వారా ఇన్సూరెన్స్ పొందడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారిని ఏవో విజయభారతి రైతులకు తెలిపారు. పంట కోత ప్రయోగం కార్యక్రమంలో భాగంగా శనివారం బీచ్ గాని పల్లి గ్రామంలో 418 సర్వేనెంబర్ నందు రైతు తిప్పారెడ్డి సాగుచేసిన మొక్కజొన్న పూంటను పంట కోత ప్రయోగం నిర్వహించి ఐదు చదరపు మీటర్ల విస్తీర్ణంలో 20.150 కేజీల మొక్కజొన్న దిగుబడి వచ్చినట్లు ఏవో తెలిపారు. పంట దిగుబడిని బట్టి ఇన్సూరెన్స్ లభించడం జరుగుతుందని అందుకు ప్రతి రైతు తను సాగు చేసిన పంటను దిగుబడిని పంట కోత ప్రయోగం ద్వారా నమోదు చేసుకోవాలని ఆమె రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లలిత ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు అశోక్ నరేంద్ర వి ఎస్ ఏ నరేంద్ర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను కాపాడుకుందాం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: వన్యప్రాణి వారోత్సవాల భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వన్య ప్రాణులు - సంరక్షణ" అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వై.దామోదర మాట్లాడుతూ ప్రపంచంలో మనుష్యులతో సమానంగా ప్రాణం ఉన్న ప్రతి జీవికి జీవించే హక్కు ఉన్నదని, అటువంటి వన్యప్రాణులను కాపా డే బాధ్యత మనందరి మీద ఉన్నదని, అలాగే జంతువులను వేటా డటం చట్టరీత్యా నేరమని, అటువంటి వారి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని , కాబట్టి ప్రతి ఒక్కరూ వన్య ప్రాణులను కాపాడ వలెనని " విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వి.కుళ్ళాయప్ప, యస్. బ్రహ్మయ్య, అనిల్కుమార్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : వ్యాది నిరోదక టీకాలపై అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి ప్రశాంతి గ్రామం నందు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు,చిన్న పిల్లలకు ఇచ్చు వ్యాది నిరోదక టీకాలపై అవగాహన కల్పించారు. గర్భవతులు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకొనవలనని,పౌష్టికాహరము తీసుకొనవలయునని, సకాలములో వ్యాది నిరోదక టీకాలు వేయించుకొని, ఆసుపత్రి లోనే కాన్పు చేయించు కొనవలెనని, బిడ్డకు పుట్టిన గంట లోపే తల్లి పాలు పట్టించ వలెనని, వ్యాది నిరోదక టీకాలు సకాలంలో వేయించి పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యముగా ఎదగవలయునని , ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి గత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ఈకార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, ఎం పి హెచ్ ఈ ఓ గఫూర్, ఆరోగ్య కార్యకర్త అమృత, ఆశా కార్యకర్త అనిత పాల్గొన్నారు.

# నూతన ఎస్సైను అభినందించిన నాయకులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి రూరల్ స్టేషన్ ఎస్ఐగా లింగన్న బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం తెలుగుదేశం మండల నాయకులు, ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను తెలుగుదేశం పుట్టపర్తి గ్రామీణ మండల కన్వీనర్ విజయ్ కుమార్, పెడపల్లి పంచాయతీ నాయకులు, మహేష్, శ్రీనివాసులు, జగరాజుపల్లి వనం కృష్ణారెడ్డి, వైకుంఠ, తదితరులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.



# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

## - కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కదిరి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు తమ గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తాం అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారంఉపాధ్యాయ దినోత్సవం పురస్కరిం చుకొని పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల నందు కంది కుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. మొదటగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి మార్గ నిర్దేశకులని కొనియాడారు. విద్య తోనే సమాజం అభివృద్ధి సాధ్య మన్నారు. విద్యార్థుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, ఇప్పటికే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు అందించడం జరిగిం దన్నారు. రానున్న రోజుల్లో తల్లికి వందనం పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో ఆ హామీ కూడా




ఉందని దాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యా యులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మెమెంటో అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో భాగంగానే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను ఉపాధ్యా యులు, విద్యాధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ చెన్న కృష్ణ తో పాటు ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణునికి ప్రత్యేక పూజలు



డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంమైన హీరేహాళ్ లో వెలిసినటువంటి శ్రీకృష్ణ భగవానుని ఆలయమునందు మండల పూజా కార్యక్రమాన్ని ఆశ్వీజ మాస తదియ శనివారం స్వాతి నక్షత్రమునందు విశేషంగా శ్రీకృష్ణ విగ్రహానికి ఉదయం నుంచి గంటలకు అభిషేకము 10-00 గంటల నుండి మహాగణపతి మహా సరస్వతి మహాలక్ష్మి రుద్ర సహిత సుదర్శన హోమము నిర్వహిస్తూ ఉన్నట్లు కావున భక్తులందరూ వచ్చి శ్రీకృష్ణ భగవానుని ఆశీర్వచనం పొందవలసిందిగా సంఘం సభ్యులు తెలిపారు.పూజా కార్యక్రమం తదనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం హిరేహల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోతకు గురైన రహదారి మరమ్మతులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాత్రి కురిసిన భారీ వర్షానికి హీరేహాళ్ మండలంలోని దొడగట్ట - కాదలూరు గ్రామాల మధ్య ప్రధాన రహదారికి కోతకు గురైంది. విషయం తెలుసుకున్న తెదేపా సీనియర్ నాయకుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి ప్రధాన రహదారి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. ప్రధాన రహదారి కావడంతో వాహన చోదకులు తీవ్ర అంతరాయం కలుగుండడంతో మోహన్ రెడ్డి వెను వెంటనే కోతకు గురైన రోడ్డు ప్రధాన రహదారిని మరమ్మతులు చేపట్టడం జరిగింది. ఆయన వెంట మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు , మల్లీ గౌడ, ఇరు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి..

## - బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ




శింగనమల,మేజర్ న్యూస్ :పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు కృషి చేయాలని తరిమెల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మురళీ కృష్ణ తెలియజేశారు. శింగనమల మండలం తరిమెల గ్రామంలో శనివారం బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యం లో మొక్కలు నాటారు. స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ గురివి రెడ్డి, క్యాషియర్ సీతారాం, సిబ్బంది జన, సిరి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఆర్డిఓగా సువర్ణ బాధ్యతలు స్వీకరణ..




పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ అధికారిగా పరపతి సువర్ణ బాధ్య తలు స్వీకరిం చారు. మూడు రోజుల క్రితం జరిగిన ఆర్డీవోల బది లీలలో భాగంగా పుట్టప ర్తి ఆర్డిఓగా నియమితులైన పరపతి సువర్ణ శనివారం మధ్యాహ్నం ఆర్డిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిం చారు. శ్రీకాకుళంలోని వైద్య ఆరోగ్యశాఖలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేసిన సువర్ణ ఆర్డీవో గా పదోన్నతి పై పుట్టపర్తికి బదిలీ అయింది. శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో పనిచేయడం అదృష్టంగా భావిస్తానని, తనకు మంచి స్థానం దక్కిందని ప్రజలకు పని చేయడానికి ఇక్కడికి వచ్చానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఉద్యోగులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సై దాదాపీర్‌ను కలిసిన వైసిపి నాయకులు, సర్పంచులు

నల్లమాడ,మేజర్ న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ లో నల్లమాడ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దాదాపీరును శని వారం స్థానిక పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్సిపి నాయకులు, సర్పం చులు కలిసి పూల మాలలు వేసి అభినం దనలు తెలిపారు. గతంలో ఇదే పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించ డంతో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సత్సం బంధాలు కలిగి ఉండడం, ప్రస్తుతం నల్లమాడ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా రావడంతో ప్రతి ఒక్కరు అభినందనలు తెలియజేస్తున్నారు. గ్రామాలలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తమ సహాయ సహ కారాలు అందిస్తామని నాయకులు తెలిపా రు. అందరి సహాయ సహకారాలతో మండలం ప్రశాంతంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఎటువంటి వర్గ కక్షలకు కావు లేకుండా అందరూ కలిసిమెలిసి ప్రశాం తంగా ఉండాలని నాయకులకు తెలి పారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి సభ్యుడు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్, సర్పంచులు కుళ్లా యప్ప, బుజ్జి నాయక్, నాయకులు నాగరాజు నాయుడు, నరసింహమూర్తి,వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## జిల్లాలో మీట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే
# పెంపకం దారులకు ఎంతో లాభదాయకం

**– జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో మీట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మాంసాభివృద్ధి యూనిట్లు, ఏర్పాటు, కోళ్ల పెంపకం, ద్వారా గుడ్లు ఉత్పత్తి, పాడియావుల ద్వారా పాల ఉత్పత్తి పెంపొందించి యువతకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకో నుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ న్ చేతన్ పేర్కొన్నారు. ఆయన పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి గ్రామంలో గొర్రెల పెంపకం యూనిట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పైపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్ జాతీయ జీవనోపాధి మిషన్ ద్వారా గొర్రెల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేశారు. ఈ యూనిట్ ద్వారా మీరు ఎలా లబ్ధి పొందుతున్నారు, దీనివలన లాభాలు ఉన్నాయా లేదా, వీటి పెంపకంలో వచ్చే ఖర్చు వివిధ అంశాలను లబ్ధిదారులతో కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకు న్నారు. జిల్లా వ్యాప్తంగా గొర్రెలు మేకలు 31 లక్షలు పైగా పెంపకం జరుగుతున్నాయని, ఇంకా పెంపకం దారులకు గొర్రెల పెంపకం యూనిట్లను మంజూరు చేసి, వాటి ద్వారా గొర్రెలను మేకలను పెంచి, జిల్లా కేంద్రంలో మాంసాన్ని తయారు చేసే యూనిట్ను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు సైతం మాంసాన్ని ఎగుమతి చేస్తే ఇక్కడ గొర్రెల పెంపకం దారులకు మరింత లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అభిప్రాయప డ్డారు. ప్రస్తుతం రెండు యూనిట్ల ద్వారా మంజునాథ్ అతని సోదరుడు వెయ్యి గొర్రెలను పెంచుతున్నారని, ఇదే రీతిలో జిల్లాలోని ముదిగుబ్బ, నల్లమడ ,ఓడిసి, ఆమడగూరు, రామగిరి, తనకల్లు మండలాల్లో గొర్రెలను మేకలను పెంచుతున్నారని జిల్లా కేంద్రంలో ఏదో ఒకచోట మీట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే ఇక్కడ యువతకు ఉపాధి లభించడమే కాక పెంపకం దారులకు మరింత లాభాలు చేకూరుతా యని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుభాదాస్, డాక్టర్ చైతన్య, నాగేంద్ర ఇతర సిబ్బంది ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయానికి పుస్తకాల వితరణ




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కు అనంతపురం పట్టణానికి చెందిన ఉద్యోగి నెలటూరు జయశంకర్ రెడ్డి దాదాపు రూ. 85 వేల రూపాయల విలువ చేసే పుస్తకాలను శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్ , కె.జయమారుతి, జి.నందిత పాల్గొని జిల్లా గ్రంథాలయ సహాయ అధికారి ఇంతియాజ్ అహ్మద్‌కు అందించారు. బిసాతి భరత్ మాట్లాడుతూ నేలటూరు జయశంకర్ రెడ్డి తమకు చెందిన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ కు అందించడం చాలా అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ పుస్తకాలు ఎంతోమంది పోటీపరిక్షలకు చదువుకుంటున్న అభ్యర్థులకు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చాలా మంది తమ చదువులు పూర్తి అయిన తరువాత తమ వద్ద ఉన్న పుస్తకాలను తమ తమ ప్రాంతాలలో ఉన్నటు వంటి గ్రంథాలయాల్లో ఇవ్వడం వలన ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగ పడతాయి అని పేర్కొన్నారు.

## దసరా వేడుకల్లో పాల్గొన్న మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో నిర్వహించిన దసరా వేడుకలలో నగర మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం నసనకోట ముత్యాలమ్మ మీనాక్షి అలంకరణ చేశారు. నగర మేయర్ మహమ్మద్ వసీం కు ఆలయ ధర్మకర్త, కార్పొరేటర్ గురు శేఖర్ బాబు,మాజీ కార్పొరేటర్ గురు హిమబిందు లు శ్యాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్ పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం!

**– యువకుని పై పోక్సో కేసు నమోదు – డీఎస్పీ శ్రీనివాసరావు**



కదిరి, మేజర్ న్యూస్: అమడగూరు మండల పరిధిలోని పుట్లవాం డ్లప ల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై (12) అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే యువ కుడు మైనర్ బాలికపై అత్యాచారా నికి పాల్ప డ్డాడని, నిందితుడిని అరెస్టు చేసిపోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సంద ర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడు తూ మండల పరిధిలోని పుట్లవాండ్లపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమి దవ తరగతి చదువు తుందన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ ఆమడగూరు లో ఉన్నత పాఠశాల సమీపంలో చిల్లర దుకాణం నిర్వహిస్తున్నాడని, చిల్లర దుకా ణానికి వచ్చిన మైనర్ బాలికకు చాక్లెట్లు, బిస్కెట్లు ఇచ్చి మైనర్ బాలికపైవేధింపులకు పాల్పడి ఏడాదిగా అత్యాచారానికి పాల్పడ్డారని డిఎస్పి తెలిపారు. అయితే మైనర్ బాలికకు కడుపునొప్పి రావడంతో కర్ణాటక లోని ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లగా మైనర్ బాలిక గర్భందాల్చిందని వైద్యులు తెలపడం తో ఈ విషయం కర్ణాటక పోలీసులు ఆమడగూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్ స్టాండింగ్ కమిటి సభ్యుడిగా కురుబ నారాయణస్వామి



**అనంతపురము మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణ,ఓటరు నమోదు కార్యక్రమం, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించే అఖిల పక్ష సమావేశా లకు హాజరయ్యేం దుకు టిడిపి నుంచి ఇద్దరు పొలిటికల్ స్టాండింగ్ కమిటి సభ్యుల ను అనుమతించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ శనివా రం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. టిడిపి నుంచి రాష్ట్ర కురుబ సాధికార సమితి సభ్యులు కురుబ నారాయ ణస్వామి, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు వరా అరుణ్‌కుమర్‌లను ఇక నుంచి అఖిల పక్ష సమావేశాలకు పిలవాలని ఆయన లేఖలో కలెక్టర్‌ను కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి, రామగిరి

## మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోండి

**– అనంతపురం ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిఐ సత్యనారాయణ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం నగరంలోని కార్యా లయంలో మీడియా సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అనంతపురం స్టేషన్ పరిధిలో 41 మద్యం షాపులు ఉన్నాయన్నారు. వాటిలో 30 అర్బన్ పరిధిలో, 11 రూరల్ పరిధికి సంబంధించినవని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా దరఖాస్తులను ఆన్లైన్ ఆఫ్లైన్ హైబ్రిడ్ అనే మూడు విధానాల ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. మద్యం షాపు మంజూరైన వారు అర్బన్ పరిధిలో 65 లక్షలు, రూరల్ పరిధిలో 55 లక్షలు గా నిర్దేశించడం జరిగిందన్నారు. 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం షాపులకు సంబంధించి దరఖాస్తులను అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు.

# షికారీల సమస్యల పరిష్కారానికి కృషి

**– రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఒక్కరోజు అనంతపురం పర్యటనలో భాగంగా శనివారం అనంతపురం నగరంలోని టీవీ టవర్ వద్దనున్న బుడ్డప్ప నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు షికారీలతో పలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ .. సమాజంలో మన పట్ల ప్రేమతో మంచి చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలను చేపడుతుందని, కానీ దీనిని సద్వినియోగం చేసుకోవడంలో మన వైపు నుండే జాప్యం జరుగుతోందన్నారు. అనంతపురం జిల్లా ఆర్డిటి, పోలీస్ శాఖ, రెవెన్యూ, విద్యాశాఖ తదితరులు మాకంటే ముందుగా మీ మంచి కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, వారందరికీ మనం ఎప్పుడు రుణపడి ఉంటామని, మానవసేవే మాధవసేవ అని ఎవరైతే ఆకలితో ఉన్నారో ఎవరైతే అవసరంతో ఉన్నారు ఆ ప్రజలకి ఎవరైతే సహాయం చేస్తారో వారు మనిషి రూపంలో దేవుళ్ళని మనం భావించాలని తెలిపారు. ఆర్డిటి సంస్థ ద్వారా వేలాది కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారికి ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. పోలీస్ శాఖ వారు లా అండ్ ఆర్డర్ ను కాపాడటమే కాకుండా వారు ఈ కాలనీ వాసులకి వివిధ కార్యక్రమాల ద్వారా అనేక సేవలు చేస్తున్నారని, మనకు సహాయ, సహకారాలు అందిస్తున్నారని, దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశం నందు అనేక సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, దీనిలో ముఖ్యంగా ఎన్టీఆర్ కాలనీలోని షికారి కాలనీ నందు 88 కుటుంబాలు నివసిస్తున్నాయని, పిల్లల సంఖ్య 124 ఉన్నవని, వీరిలో 39 మంది పిల్లలు బడిలో చేరకుండా ఉన్నారని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వీరందరిని బడిలో ఉండేటట్టు చూడాలని మండల విద్యాశాఖ అధికారిని కోరారు. బియ్యం కార్డు రేషన్ కార్డ్ ఉన్న కుటుంబాల సంఖ్య 75, రేషన్ కార్డు లేని కుటుంబాల సంఖ్య 13 ఉన్నవని, ఇంటి స్థలాలను మొదటి దశలో ఆరు మంజూరు చేసినారని, రెండవ దశలో 45 ఇంటి స్థలాలను మంజూరు చేశారని, ఇంకా అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలను, రేషన్ కార్డులను, ఆధార్ కార్డులను, ఓటర్ కార్డ్ మంజూరు చేసే విధంగా చూడాలని తహసీల్దార్ ను, సంబంధిత అధికారులను కోరారు. ముఖ్యంగా కుల ధ్రువీకరణ పత్రం నందు చాలా సమస్యలు ఉన్నాయని, అందులో షికారులు అంటే ఓసి కిందికి వస్తుందని కానీ మేము నక్కల లేదా వాగ్రి తెగలకు చెందిన వారమని మాకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని ప్రజలు కోరారు. దీని పై సంబంధించి త్వరలో అధికారులు మీ వద్దకు వచ్చి సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని మీ వద్దకు వచ్చిన అధికారులకు మీరు చెప్పే విషయాలను నమోదు చేసుకొని మీకు న్యాయం జరిగే విధంగా సంతకాలతో కూడిన దరఖాస్తులు సమర్పించినట్లయితే వాటిని ఎస్టీ కమిషన్ ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని, వారు దానిని పరిశీలించి ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం రావడానికి వీలవుతుందని తెలిపారు. ఇవాళ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గిరిజనులకు మంచి చేయాలని ఉద్దేశంతో వారి జీవన విధానాన్ని మార్చాలని వారి బ్రతుకులలో వెలుగును నింపాలనే ఉద్దేశంతో ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని, కేంద్రంలో గిరిజనుల కోసం అనేక నిధులను కేటాయించడం జరిగిందని, దీంతో గిరిజనులను గ్రామాలలోకి మార్చాలని, వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని, ప్రయత్నాలు చేస్తోందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే అలవాట్లకు, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చట్టాన్ని గౌరవిస్తూ బ్రతకాలని, పిల్లలను బాగా చదివించాలని, పేదవాడి ఆస్తి చదువేనని వారికి మంచి జ్ఞానాన్ని, చదువును అందించినప్పుడు వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ఆ విధంగా ముందుకెళ్లాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కలసి జిల్లాలోని గిరిజనుల వివిధ రకాల సమస్యలపై చర్చించడం జరిగింది. వాటిని పరిష్కరించే విధంగా చూడాలని, రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, అనంతపురం తహసీల్దార్ మోహన్, అనంతపురం సీఐ విశ్వనాథ చౌదరి, ఎంఈఓ వెంకటస్వామి, ఆర్డిటి కోఆర్డినేటర్ మల్లికార్జున, గిరిజన నాయకులు ఆనంద్, మల్లికార్జున నాయక్, స్వామి నాయక్, భాస్కర్ నాయక్, విజయ్ నాయక్, ప్రసాద్ నాయక్, లక్ష్మ నాయక్, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయపోరాటం చేస్తున్న నాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదు

**– న్యాయవాది రవికుమార్**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కల్లు వ్యాపారి రామకృష్ణ వ్యాఖ్యలను ఖండిస్తూ యువ న్యాయవాది రవికుమార్ దళిత సమైక్య, ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈత చెట్లు కనుమరుగైన కూడా ఈత కల్లు పేరుతో రసాయన పదార్థాలు కలిపి కల్తీకల్లును తయారు చేసి నిరుపేద కుటుంబాల ప్రాణాలను బలి తీసుకుంటున్న కల్లు వ్యాపారి రామకృష్ణ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఆర్టీఐ యాక్ట్ ద్వారా రామకృష్ణప్పకు ఎన్ని కల్లు డిపోలు ఉన్నాయని సంబంధిత అధికారులకు సమాచార చట్టం ద్వారా కోరినందుకు నాపై అనవసర అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నన్ను వాన్ని అంతుచూస్తానని అసభ్య పదజాలంతో నన్ను అవమానపరిచారని రవికుమార్ జిల్లా ఎస్పీకి రామకృష్ణప్ప పై ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సమైక్య అధ్యక్షులు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన వద్దిరాల పెద్దమ్మ

యాడికి, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని ఆయా అమ్మవారి ఆలయాల యందు అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాల యందు ఉదయం యాగశాల ప్రవేశము మహాగణపతి పూజ గంగపూజ నవగ్రహ జపములు హెూమం, దేవి అభిషేకం, రుద్రాభిషేకం, సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ శతనామ కుంకుమార్చన అమ్మోరు పల్లకి సేవ వేద పారాయణం స్వస్తి పఠనము విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదము పంపిణీ చేశారు. యాడికి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు అమ్మవారు గజలక్ష్మి దేవిగా, పెద్దమ్మ తల్లి ఆలయం నందు అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. రాయలచెరువు గ్రామం యల్లమ్మ తల్లి ఆలయం నందు మ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రామరాజు పల్లి వద్దిరాల పెద్దమ్మ ఆలయం నందు అమ్మవారిని గాయత్రీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. మండల పరిధిలోని ఆయా ఆలయాలలో భక్తులు అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.



## అసైన్డ్ భూముల్లో ఇసుక తవ్వడానికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలి

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : అసైన్డ్ భూముల్లో ఇసుక తవ్వుకోవడానికి అనుమతులిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవో పేద రైతుల పొట్ట కొట్టే విధంగా ఉందని ఈ జీవోను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేదా సవరణల అయినా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అడపాల వేమనారాయణ మహదేవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారు ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు తరతరాలుగా పేద రైతులు వారసత్వంగా అనుభవిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వ నిర్వాకం కారణంగా వేలాది ఎకరాల భూములు పెత్తందారుల చేతుల్లోకి వెళ్లిపోయాయన్నారు. భూముల్లో ఇసుక తవ్వకాలు చేపడితే రైతులు సర్వం కోల్పోతారని అసైన్డ్ భూములు ఎక్కువ శాతం ఉన్నాయన్నారు. దళిత గిరిజన బహుజనుల చేతుల్లో ఉన్నాయని ప్రభుత్వం పునరాలోచించి ఈ జీవోను వెనక్కి తీసుకోకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.

## ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బెంగళూరుకు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బృందం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిబిరంలో దాదాపు 800 మంది వైద్య పరీక్షలు చేయించు కున్నట్లు తెలిపారు. అవసరమైన ఉచితంగానే మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశా కార్యకర్త మృతి



పరిగి మేజర్ న్యూస్ :పరిగి మండలం శాసనకోటలో ఆశ కార్యకర్త రామాంజినమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె 20 ఏళ్ల నుంచి గ్రామంలో సేవలు అందిస్తున్నట్లు ప్రజలు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యాధికారి స్వరూప రెడ్డి, డాక్టర్ నవీన వైద్య సిబ్బంది వెళ్లి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు

## రహదారిపై ఉన్న గుంతలను పూడ్చండి మహాప్రభో

**– కల్వర్టు లేక రోడ్డుపై నీరు నిలబడంతో ఇబ్బంది పడుతున్న వాహన దారులు**



మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పావగడ వే ళ్ళే ప్రధాన రహదారిలో ఉన్న శివాలయం వద్ద రోడ్డు గుంతలమయం కావడంతో స్థానిక ప్రజలు,వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు..ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రహదారిపై ఉన్న గుంతలలో నీరు అక్కడే నిలబడడంతో రహదారి పై ఉన్న వర్షపు నీరు చిన్న కుంటలగా ఏర్పడిందని, తద్వారా డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాలా బారినపడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి, కల్వర్టు ను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారుల ను కోరారు.

## ప్రమాదవశాత్తు భవన నిర్మాణ కార్మికుడి మృతి



తాడిపత్రి మేయర్ న్యూస్: ప్రమాదవశాత్తు కిందపడి ఓ భవన నిర్మాణ కార్మికుడు శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని పోతులయ పాలెంలో బేల్దారి షేక్ షె క్షావలి 4వ అంతస్తులో భవన నిర్మాణ పనులు చేస్తుండగా కాలుజారి కిందపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయంపై రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# దసరా సెలవుల్లో ఊళ్ళకు వెళుతున్నారా..? జాగ్రత్త..!



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : దసరా పండుగ రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అనంతపురం సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. దీంతో పాటు ప్రజలు సహకరించి సి.సి.ఎస్ పోలీసులు సూచించిన కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు బంగారం దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. డబ్బు మరియు విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళకూడదు అని తెలిపారు. రాత్రివేళ అనుమానంగా సంచరించేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి అని అన్నారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిది అని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాల న్నారు. పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దు అని తెలిపారు. ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలన్నారు.

**సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.**

కొత్తవారి కదలికలపై, అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహ కరించాలన్నారు. చుట్టు పక్కల వారి సెల్‌ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. బయటి కెళ్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసు కోండి అని అన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి అని తెలిపారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను వినియోగించుకుని తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు చెక్ పెట్టండి అని సూచించారు.

**సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలి**

అలాగే దసరా పండుగ సందర్భంగా పెద్ద పెద్ద కంపెనీలు మంచి మంచి ఆఫర్లు ఇచ్చినందున ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళు డూప్లికేట్ ఐడి క్రియేట్ చేసి ప్రజలను మోసం చేసే అవకాశం ఉన్నందున, ఆన్లైన్ షాపింగ్ చేసేవారు మోసపోయి విలువైన డబ్బులు పోగొట్టుకోవద్దు. అవసరం లేకుండా వచ్చే మెసేజ్ లల్లో బ్లూ కలర్ లింకులను ఓపెన్ చేయవద్దు అని తెలిపారు. లాటరీ తగిలిందని, ఏదో గిఫ్ట్ వచ్చిందని, కారు వచ్చిందని, బైక్ వచ్చిందని, డబ్బులు వచ్చాయని, విలువైన వస్తువులు తక్కువ ధరకు ఇస్తామని, వచ్చే లింకులను... వచ్చే మెసేజ్లను నమ్మవద్దు నమ్మి మోసపోవద్దు. గిఫ్ట్ లు తీసుకొచ్చామంటూ ఇళ్లలోకి వచ్చి వృద్ధ మహిళలు ధరించిన ఆభరణాలు లాక్కెళ్లే ప్రమాదముందన్నారు. సైబర్ నేరానికి గురైన వారు వెంటనే 1930 కి కాల్ చేయాలని సి.ఐ విజ్ఞప్తి చేశారు.

# చెరువులోపడి మతిస్థిమితంలేని మహిళ మృతి



పరిగి మేజర్ న్యూస్ :పరిగి మండలంలోని ధనాపురం గ్రామానికి చెందిన రొద్దలప్పాగారి మాదవి (37)చెరువులో పడి మృతి చెందినట్లు ఎ ఎస్ఐ వెంక టేష్ తెలిపారు. మతిస్థిమితం కోల్పోయిన ఆమె ఎవరికీ చెప్ప కుండా ఇంటి నుంచి వెళ్లి పోయింది. కుటుంబీకులు గాలించినా కనిపించలేదు. శనివారం స్థానికులకు చెరువులో శవమై కనిపించింది. మృతురా లికి భర్త ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు కేసు నమోదు చేసుకొని మృతిదేహానికి పోస్టుమార్టం నీమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలి%శీ%చారు.

# మురడి అంజన్నకు విశేష పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అంతపురం జిల్లా హీరేహాళ్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, వెండి కవచ అలంకరణ, పుష్పలాంకరణ, ఆకు పూజ, మహా నివేదన, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాం జనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# వంకలో పేరుపోయిన పూడికను పరిశీలించిన అధికారులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయితీలోని వంకలో పేరుపో యిన పూడిక,చెత్తను ఎంపీడీ దివాకర్ బాబు, ఈవోఆర్డీ వెంటనాయుడు అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్‌కు స్థానికులు వంకలో పేరుపోయిన పూడిక, చెత్తలో వర్షాలు కురిసినప్పుడు నీరు ఇళ్లకు వచ్చి ముంపునకు గురౌతున్నామని, వెంటనే పూడిక తీయించి సైడ్ వాల్స్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం కక్కలపల్లి పంచాయితీలోని 3 సచివాలయాన్ని ఎంపీడీవో దివాకర్‌బాబు, ఈవోఆర్డీ వెంకటనాయుడు తనిఖీ చేసి సచివాల ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సర్వే, ఉద్యోగులు కచ్చితంగా సమయానికి అనుగుణంగా విధులకు హాజరుకావాలని, ఫించన్లు సకాలంలో వృద్దులకు అందచేయాలని తెలియజేశారు.

# అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గమ్మ



**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రం, శిల్పకళానిధి లేపాక్షి మండల కేంద్రంలో వెలసిన దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో విజయదశమి పురస్కరించుకొని శరన్నవరాత్రులలో భాగంగా మూడవ రోజు దుర్గా దేవి అమ్మ వారు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా ఆలయ అర్చకులు వివిధ పరిమళ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి, వేదమంత్రాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి ఆలయ సందర్శనకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ అన్నసమర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమం ఆలయం వద్ద ఆయన మిత్రమండలి సభ్యులు దగ్గర ఉండి భక్తులకు ప్రసాదాలు, త్రాగునీరు అందజేయడం జరిగింది. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి పాత్రులయ్యారు.లేపాక్షి ఆలయంలో ఇంత ఘనంగా శరన్నవరాత్రుల పూజ కార్యక్రమాలు నిర్వ హిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ కి సందర్శనకు విచ్చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, ఏఎస్ఐ రాము , రమా నందన్ మిత్ర బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మండల సమాఖ్య వార్షిక మహాసభ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రగతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం 27వ వార్షికోత్సవ మహాసభను నిర్వ హించారు. అందులో భాగంగా 2023-24 సంవత్సరం వార్షిక నివేదిక సమర్పణ పై చర్చ ఆమోదం, ఆడి ట్ నివేదికపై చర్చ ఆమోదం, రాబోవు సంవత్సరానికి ప్రణాళిక బడ్జెట్ ఆమోదం, ఆడిటర్స్ నియామకం, పాలక సభ్యుల ఎన్నిక వారి పదవి కాలం పై చర్చ జరిగింది. సభ్యత ఎన్నికల్లో అధ్యక్షు రాలుగా నూర్జహాన్, ఉపాధ్యక్షురాలుగా సుజాత, సెక్రటరీ మౌనిక, జాయింట్ సెక్రెటరీ అఖిలభా ను ,కోశాధికారిగా సరి త, ఈసి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఏపిఎం సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఏజీఎం వేణు సీసీలు ఎన్వి ప్రసాద్, షాకీర్ ,నిర్మలమ్మ ,రఘునాథ్ రెడ్డి , ఎం.ఎస్.ఏ జానకి, గ్రామ సంఘాల అధ్యక్షులు , కార్య దర్శులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓను కలిసిన వైకాపా నాయకులు

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ గా బాధ్య తలు స్వీకరించిన బి వెంకటరమణారెడ్డిని శనివారం మండల వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీం ద్రారెడ్డి ,ఎంపీపీ గంగో జమ్మ, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఫయా జ్ అలీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, వైయస్సార్సీపి అధికార ప్రతినిధి హరిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ ఇక్బాల్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహులు, సూర్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు నాయక్, ఫారుక్, చంద్ర, ఆజాద్ ,మాబులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు చేయాలి

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు చేసి ప్రతి డ్రైవర్‌కు రూ.15,000 ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యలయంలో అనంతపురం ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి హాజరై ప్రసంగిస్తూ ఎన్నికల ముందు కూటమి నాయకులు మేము అధికారంలోకి వస్తే ఫైన్లను పెంచిన జీవో నెంబర్ 21 ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు ఇంతవరకు రద్దు చేయలేకపోగా మరింత దాన్ని ముందుకు తీసుకుపోయే పరిస్థితి లో ఈ ప్రభుత్వం ఉందన్నారు తక్షణమే జీవో నెంబర్ 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఫ్రీ బస్సులో వదలడం వల్ల రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లు తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఉందని ఫ్రీ బస్సు పథకాన్ని పునరాలోచిన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు ,సహాయ కార్యదర్శి శ్రీనివాసులు ,వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి ,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగేంద్ర ,సురేష్ ,బాబు ,నాగరాజు ,వలి ,కృష్ణా నాయక్ ,గోవిందు, నరేంద్ర, నాగరాజు, పవన్ కుమార్ నరసింహులు, ఓబుల్ రెడ్డి ,రామాంజనేయులు ,అస్మత్, భాగ్యలక్ష్మి ,అమిత ,లక్ష్మి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఏపీయంగా రవీంద్ర బాధ్యతల స్వీకరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : డిఆర్డిఏ వెలుగు మండల ఏపిఎంగా రవీంద్ర శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తున్నరమణప్ప జిల్లా కేంద్రానికి బదిలీ కావడంతో అతని స్థానంలో నల్లచెరువు ఏపిఎంగా పనిచేస్తున్న కె.రవీంద్రను ఓడి చెరువుకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ సందర్భం గా పదవి బాధ్యతలు చేపట్టిన రవీంద్రను వెలుగు సిబ్బంది, సీసీలు మర్యాద పూర్వం కలిసి అభినందించారు.

# 07న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**–అనంతపురం అర్బన్, రూరల్ ప్రజల కోసం డిఆర్డిఏ కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**– ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్: ఈనెల 07వ తేదీన సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకుని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అనంతపురం అర్బన్, రూరల్ ప్రజల కోసం నగరంలోని డిఆర్డిఏ కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు ఈనెల 7వ తేదీన సోమవారం అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్ కు సంబంధించి నగరంలోని డిఆర్డిఏ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈనెల 7వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం అర్బన్, రూరల్ కు సంబంధించిన మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

అనంతపురం అర్బన్, రూరల్ మండలానికి సంబంధించిన ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయాలని సూచించారు. అనంతపురం అర్బన్, రూరల్ మండలాలకు సంబంధించి నగరంలోని డిఆర్డిఏ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వినూత్న ఆలోచనలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రతి రోజు వినూత్న ఆలోచనలకు పదును పెడుతూ విజ్ఞానానిన పెంపొందించు కోవాలని వక్తలు తెలియజేశారు. శనివారం నగరంలోని ఎస్వీ డిగ్రీ,పీజీ కళాశాలలో రీజినల్ లెవెల్ స్టూడెంట్ టెక్నికల్ సెమినార్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం ప్రతి రోజు అభివృద్ధి చెందు తున్న తరుణంలో విద్యార్థులు మెళుకువలు తెలుసుకోవాలని నిరంతరం విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. ముఖ్య అతిథులుగా యస్.కె విశ్వవిద్యాల యం ఆచార్యులు డా.డి.మురళీధర రావు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందుతున్నప్పటికీ అది మానవాళికి ఉప యోగ పడేవిదంగా ఉండాలని సూచించా రు. డా బి.నరసింహారెడ్డి ,డా.ఎం.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులకు సూచనలి చ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల నుండి వచ్చిన విద్యార్థులు ఏర్పాటు చేసిన పోస్టర్లను తిలకించారు. అనంతరం గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏవో శ్రీనాథ్, కన్వీనర్ డా.యస్.రిజ్వానా బేగం, కో.కన్వీనర్ ఎం .కళ్యాణ్ చక్రవర్తి, పి. జ్యోతి,జి. సాయి ప్రీతి, ఎం.నాగప్రతిమ, టి. సుదర్శన్,జి.ఆనంద్ బాబు ,అధ్యాపక అధ్యా పకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనలో జిల్లా మాదిగల పాత్ర కీలకమైనది

**– ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి భిక్షాలు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా జరుగుతున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో అనంతపురం జిల్లా మాదిగల పాత్ర కీలకమైందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి భిక్షాలు కొనియాడారు. ఈ జిల్లా నుండి తెల్లబండ్ల రవి ,గజరాంపల్లి ప్రభాకర్ అనే కార్యకర్తలు ఆత్మబలిదానం చేసుకున్నారని గుర్తు చేశారు. ఆ అమరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు వర్గీకరణ సాధించుకు న్నామని తెలియజేశారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎం.ఈ.ఎఫ్. జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన జరిగిన ఎంఈఎఫ్ ఉమ్మడి అనంతపురం జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశానికి దేవరపల్లి బిక్షాలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే అమలు చేసుకోవచ్చని రెండు నెలల కిందట సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంకా ముందుకు అడుగు పడలేదని మాదిగలు బాధపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మాదిగలకు గౌరవం, నమ్మకం ఉన్నాయని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల వుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఐతే మాదిగల ఆత్మగౌరవం కోసం ప్రతి మాదిగ పల్లెలో దండోరా జెండాల ఆవిష్కరణ తప్పకుండా జరగాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లను ఏ.బి.సి.డి.లుగా వర్గీకరణ చేసి ఎస్సీల్లోని మాల, మాదిగ, రెల్లి తదితర అన్ని ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని గౌరవ అతిథిగా పాల్గొన్న ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా. విశ్వనాథ్ మాదిగ అన్నారు.సమావేశం అనంతరం భిక్షాలుకు అనంతపురం జిల్లా మాదిగ ఉద్యోగులు సన్మానం చేసి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్పీ నాయకులు డా.కెవి మధు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత పీకె గంగరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్నాథ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాకేత్ మధుసూదన్, హెచ్. బి. రవిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉలవల నాగరాజు, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గూని వాండ్ల నాగేంద్రనాథ్, ఆర్టీసీ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి యలమకూరు అశోక్ కుమార్, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి యజమానులకు హెచ్చరిక..

**–దసరా సెలవులలో ఊళ్ళకు వెళుతున్నారా..? జాగ్రత్త..!**

**–సీఐ శివగంగాధర్ రెడ్డి**



**తాడిపత్రి మేయర్ న్యూస్ :** దసరా పండుగ రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తాడిపత్రి రూరల్ ఇన్స్పెక్టర్ శివ గంగాధర్ రెడ్డి శనివారం పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ మరియు తాడిపత్రి డీస్పీ రామకృష్ణుడు ఆదేశాల మేరకు దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామన్నారు. దీంతో పాటు ప్రజలు సహకరించి తాడిపత్రి పోలీసులు సూచించిన కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు బంగారం దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. డబ్బు , విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళకూడదు అని తెలిపారు. రాత్రివేళ అనుమానంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలి. తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి అన్నారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిది అన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు. ఊరికి వెళ్లిన సమయంలో పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి అన్నారు. అలాగే ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అప్లికేషన్ ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పుట్టపర్తి అర్బన్ ఎస్సైగా శ్రీరాములు యాదవ్ బాధ్యతలు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణ అర్బన్ ఎస్ఐగా శనివారం శ్రీరాములు యాదవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి అర్బన్ పరిధిలో గతంలో ఏఎస్ఐ గా విధులు నిర్వహిం చిన అనుభవం తనకు ఉందన్నారు. అలాగే శాంతి భద్రతను పరిరక్షణకు కృషిచేసి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తనను కలవవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు

# ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దివాకర్‌బాబును అక్కంపల్లి పంచాయితీ టిడిపి నాయకులు వెంకటన నారాయణ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలు అందచేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచానుపల్లి ఎంపీటీసీ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు వెంకటేష్ నాయక్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐను కలిసిన తెదేపా నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండల నూతన ఎస్ఐ దాదా పీర్ బాధ్యతలు చేపట్టారు. ఎస్సైను పూర్వకంగా శనివారం మర్యాదపూర్వకంగా పోలీస్ స్టేషన్లో కలిసి పూలమాలలు దృశ్యా లవులతో టిడిపి నాయకులు ఎస్సై ను సన్మానించారు. కార్య క్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, మాజీ సింగల్ విండ్ డైరెక్టర్ ఎన్ నరసిం హులు, రమణ, పల్లపు శ్రీరాములు, అబ్బాస్ ఖాన్, బాబు, క్షేత్ర.సహాయకులు బి మంజునాథ్ రెడ్డి, తెలుగు యూత్ నాయకులు దుద్దు కుంట హనుమంత రెడ్డి, శ్రీనాథ్, మహ బూబ్ బాషా , నరసింహులు, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మహిళలు దేశాభివృద్ధి కోసం చైతన్యవంతులు కావాలి

## – చైతన్య సదస్సులో వక్తల పిలుపు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షతన ముస్లిం మహిళలు దేశ అభివృద్ధి కోసం చైతన్య వంతులు కావాలని ముస్లిం మహిళా చైతన్య సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. జామియా ఈద్గా ఫంక్షన్ హాల్ లో మహిళాభివృద్ధియే దేశాభివృద్ధి మహిళలను గౌరవిద్దాం మహిళను విద్యావంతులుగా తీర్చదిద్దుతాం, మహిళలను చైతన్య వంతులుగా తర్ఫీదునిద్దాం అనే అంశం పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి రెడ్డి రవణమ్మ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, న్యాయవాది నవేరా రెహ్మాన్, డాక్టర్ షర్మిల, డాక్టర్ ఖదీజా షేక్, పలువురు మాట్లాడుతూ బాలికల హక్కులు మహిళా చట్టాలపై మహిళా ఆరోగ్యం హక్కుల గురించి అలాగే ముఫ్టీ ఇబ్రహీం, మౌలానా అతావుల్లా, మౌలానా, ఇస్మాయిల్, మౌలానా, మరఘోబ్, మాజాన్, షేక్ రేష్మా, నాసిరా బాను స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యారాలు బీబీ హాజీరా ఖాన్, నేమతున్నిసా, నఫీసా, నాజిమా యంగ్ ఇండియా ఫరీదా అలియాస్ (లక్ష్మమ్మ) మహిళల విద్య ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వాలు ఉత్తమ ప్రణాళికలు చేయాలని కోరారు. పుర ప్రముఖులు విభిన్న ప్రతిభా వంతులైన బాలికల ను పురస్కారాలతో సన్మానించారు. అందమైన చేతిరాత



అరబిక్ కాలీగ్రఫీ ప్రదర్శించి నందుకు రుఖియా కు ఉత్తమ కాలీగ్రఫీ పురస్కారం దివ్య ఖురాన్ ను అందమైన చేతి వ్రాతతో వ్రాసి ప్రదర్శించినందుకు అస్మా తబస్సుమ్ కు ఉత్తమ దివ్య ఖురాన్ చేతివ్రాత పురస్కారం అతి చిన్న వయస్సులో దివ్య ఖురాన్ కంఠస్తం చేసిన హాఫీజా ఉమ్మె ఐమాన్ కు దివ్య ఖురాన్ కంఠస్తం పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాల్ఫిన్ ముస్తఫా, భేజా రియాజ్, బాబా సిరాజ్, ఇషాక్, దాయా ఇబ్రహీం, ఉబెదుల్లా హుసేన్, సీపీసీ సాదిక్, షేక్ షబ్బీర్, బిలాల్, అమీన్, నూర్, షరీఫ్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తాం : ఎస్ఎఫ్ఐ

- రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ప్రారంభం
- ముఖ్య అతిథులు ఎస్ఎఫ్ఐ అఖిలభారత మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శులు ప్రసన్న అశోక్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్య రంగంలో సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ అనంతపురం అంబేద్కర్ భవనంలో శనివారం ప్రారంభమైంది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. 5,6,7,8 తేదీల్లో జరగనున్నాయి. మొదటి రోజు సమావేశంలో ప్రారంభ సభలో ఎస్ఎఫ్ఐ మాజీ అఖిలభారత అధ్యక్షుడు వై వెంకటేశ్వర మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి మూడుసార్లు వచ్చిన బిజెపి దేశం ప్రధానమైన రంగం విద్యారంగం విద్యా రంగం నాశనం చేయడానికి బిజెపి నూతన జాతీయ విద్యా విధానం పాలసీ వలన దేశంలో ప్రాథమిక విద్య పూర్తి స్థాయిలో నాశనం అయ్యింది పాఠశాలలో మూతపడ్డాయి చాలామంది విద్యార్థులు చదువుకు దూరం కావడం దేశం నైపుణ్యత తగ్గింది దేశం చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగులు రావడం లేదు నిరుద్యోగం పెరిగిపోయిందని, ఇలాంటి సందర్భంలో దేశానికి పారిశ్రమలు కావాలి కానీ ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం చాలా దురదృష్టకరం దీనికి వ్యతిరేకంగా మనం పోరాటం చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్ర విద్యా రంగం పై ప్రభుత్వం అభివృద్ధి శూన్యంగా ఉంది దానికి ప్రధాన నిదర్శనం ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచి పరిపాలన కొనసాగిస్తున్నారు. అందులో ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో మరియు జూనియర్ కళాశాలలో కనబడుతుంది




అందులో జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం అంశం ప్రభుత్వం నిర్లక్ష్యం విడవాలి పేద విద్యార్థులు ఆకలి తీర్చాలి మరియు పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుతున్న సంక్షేమ హాస్టల్ శిధిలా వ్యవస్థలకు చేరుకున్న వంటి పునర్మానం చేయాలి అదే విధంగా సంక్షేమ హాస్టల్ ఖాళీగా ఉన్న వార్డెన్లు , వంట మనిషి వాచ్‌మెన్ పోస్టులు భర్తీ చేయాలి అదేవిధంగా ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. అందులో ప్రధానంగా ఉన్నత విద్యలో నైపుణ్యత సాధించాలి యూనివర్సిటీ ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓతూరు పరమేష్, రామ్మోహన్, వినోద్ కుమార్, కిరణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు అబ్దుల్లా, రవి, వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు రజిత, అమూల్య అనంతపురం జిల్లా జిల్లా అధ్యక్షుడు సిద్దు ఉపాధ్యక్షుడు వైటిసి రమేష్, శివ, వంశి, సూర్య,భీమేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



# అన్నపూర్ణాదేవిగా కొల్హాపూర్ మహాలక్ష్మి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్.ఎల్.సి కాలనీ అక్కల్కోట్ మహారాజు వల్లి స్వామి ఆశ్రమంలో కొలువైన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా శనివారం దర్శనమిచ్చారు. నయన మనోహర రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మహా మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాదాలను పొందారు. రాధమ్మ కుటుంబ సభ్యుల సౌజన్యంతో అలంకరణ గావించారు.

# శివ బాలయోగి ఆశ్రమంలో లక్ష్మి వెంకటేశ్వర అలంకరణలో అమ్మవారు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ శివ బాలయోగి ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవరోజు శనివారం అమ్మవారు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

# భక్తులతో కిటకిటలాడిన సత్యనారాయణ స్వామి దేవాలయం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అశోక్ నగర్ లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. దేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా మూడవరోజు అమ్మవారు పట్టు లేసుల అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు మహా మంగళ హారతి అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఫణిరాజ్, ఆర్య రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, జగన్నాథం, ప్రకాష్ బద్రి లు తీర్థప్రసాదాలు వితరణ గావించారు.